# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్
శనివారం 25 అక్టోబర్ 2025 పేజీలు 8


## బాధిత కుటుంబాలను ఆదుకుంటాం



**హైదరాబాద్ పెన్ పవర్:** కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న బస్సు ప్రమాద ఘటనలో తెలంగాణకు చెందిన బాధిత కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఘటనా స్థలాన్ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుతోపాటు గద్వాల కలెక్టర్ సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావులతో కలిసి శుక్రవారం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. - మిగతా 2లో...

# ప్రాణాలు తీస్తున్న స్లీపర్ బస్సులు..



## పన్నెండేండ్ల క్రితం పాలెంలో ఇదే తరహా ఘటన

**కర్నూలు బస్సు ప్రమాద బాధితులకు తెలంగాణ ప్రభుత్వం పరిహారం**

- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం
- గాయపడిన వారికి రూ. 2 లక్షల చొప్పున ప్రకటించిన ప్రభుత్వం
- ప్రైవేట్ బస్సుల వేగాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు
- ఏపీ, కర్ణాటక మంత్రులతో త్వరలో సమావేశం
- బస్సుల ఓవర్ స్పీడ్ నియంత్రణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు



-2లో

- ప్రమాదకరంగా మారిన బెంగళూరు హైవే
- పన్నెండేండ్ల క్రితం పాలెంలో ఇదే తరహా ఘటన
- ఇప్పుడు కర్నూలు జిల్లా చిన్న టేకూరు సమీపంలో..
- ప్రమాణాలు పాటించకపోవడమే కారణమా..?
- ఎమర్జెన్సీలో గ్లాస్ బ్రేక్ చేసే సుత్తిలు లేక పోవడమా?
- ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ సేఫ్టీ లేకపోవడమా?
- బస్సు డిజైన్ లోపాలూ కారణమా..?
- కారణమేదైనా గాల్లో కలుస్తున్న ప్రయాణికుల ప్రాణాలు

## నచ్చినట్లు చేస్తామంటే కుదరదు

- నిబంధనలు పాటించాల్సిందే
- మద్యం దరఖాస్తుల గడువు పొడిగింపులో చట్టబద్ధతేంటో చెప్పాలి
- ప్రభుత్వానికి తేల్చి చెప్పిన హైకోర్టు



**హైదరాబాద్ పెన్ పవర్:** మద్యం దుకాణాల కేటాయింపు నిబంధనలను రూపొందించి వాటిని ఉల్లంఘించడం ఏమిటని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వం ఇష్టానుసారం వ్యవహరించడం కుదరదని, నిబంధనల ప్రకారమే వెళ్లాల్సి ఉంటుందని పేర్కొంది. మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగించడానికి ఉన్న చట్టబద్ధత ఏమిటో చెప్పాలంది. చట్టబద్ధతలేకుండా గడువు పొడిగింపు జరిగినట్లయితే దుకాణాల కేటాయింపు ప్రక్రియను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాల్సి

-2లో

## దేశ ప్రగతిలో ప్రధాన భాగస్వాములు మీరే

### రోజ్‌గార్ మేళాలో యువతతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** యువత పాత, కొత్తతరాలకు మధ్య వారధులుగా ఉండి దేశ ప్రగతిలో ప్రధాన భాగస్వాములు కావాలని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్ కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 17వ రోజ్‌గార్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా 11 కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు సాధించిన 80 మంది యువతీయువకులకు

-3లో

# ప్రాణాలు తీస్తున్న స్లీపర్ బస్సులు..

**హైదరాబాద్ పెన్ పవర్:** స్లీపర్ బస్సులు ప్రాణాలు తీస్తున్నాయి. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడం, ఏసీ కోసం బస్సంతా ఫుల్ ప్యాక్ అయి ఉండటం. ప్రమాదం జరిగినప్పుడు ప్రయాణికులు బతికి బయటపడేందుకు ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉండకపోవడం ప్రధానమైన కారణమని నిపుణులు చెబుతున్నారు. బస్సులో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు మంటలు ఆర్పే పరికరాలు కూడా ఉండకపోవడం కారణమనే వాదన బలంగా ఉంది. సరిగ్గా పన్నెండేండ్ల క్రితం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పాలె వద్ద కూడా.. కర్నూలు జిల్లా చిన్ టేకూరు మండలంలో జరిగిన తరహా బస్సు ప్రమాదం లాంటిదే చోటు చేసుకుంది. ఆ సమయంలో 45 మంది మృత్యువాత పడ్డారు. వారిలో దాదాపుగా అందరూ సాఫ్ట్ వేర్ ఇంజినీర్లే కావడం గమనార్హం.

స్లీపర్ బస్సుల్లో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా డిజైన్ల మార్పిడిపై తయారీ సంస్థలు చర్యలు తీసుకోకపోవడం కారణమనే వాదన బలంగా వినిపిస్తోంది. ప్రతి వోల్వో బస్సులో మూడు చోట్ల విండో గ్లాస్ లను బ్రేక్ చేయడానికి సుత్తిలను పెడతారు. ఇవాళ తెల్లవారు జామున జరిగిన ప్రమాదానికి గురైన బస్సులో సుత్తిలు ఉన్నాయా..? లేదా..? అన్నది ప్రశ్నార్థకమే. ఎమర్జెన్సీలో ఏం చేయాలనే అంశాలపై బస్సెక్కిన ప్రయాణికులకు డ్రైవర్లు, సిబ్బంది అవగాహన కల్పించాల్సి ఉంటుంది. కానీ ఎక్కడా అది జరగడం లేదు. దీనికి తోడు స్లీపర్ బస్సులు ఎత్తు ఎక్కువగా ఉండటం వల్ల పడుకున్న వ్యక్తి కిందకు దిగి సుత్తితో గ్లాస్ బ్రేక్ చేసి బయటికి దూకాల్సి ఉంటుంది. ప్రమాద సమయంలో టెన్షన్ తో ఇదంతా అర్థం కాకపోవడంతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. పాలెం వద్ద జరిగిన ప్రమాదంలో 51 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సులో బతికి బట్ట కట్టింది. డ్రైవర్ తో పాటు ఐదుగురు మాత్రమే. తరచూ ప్రమాదాలు జరిగాయని 2012వ సంవత్సరంలోనే చైనా దేశంలో స్లీపర్ బస్సులపై నిషేధం విధించారు. కానీ మన దేశంలో స్లీపర్ బస్సులు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. ప్రమాదాలు కూడా అదే స్థాయిలో జరుగుతున్నాయి. ప్రమాదాలకు గురై న బస్సుల్లో ఎక్కువ భాగం స్లీపర్ బస్సులు కావడం విశేషం.

**పాలెంలో పన్నెండేండ్ల క్రితం**

హైదరాబాద్: కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ఇప్పటి వరకు బైకర్ శివశంకర్‌తో సహా 21 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదం సరిగ్గా పన్నెండేండ్ల క్రితం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పాలెం వద్ద జరిగిన బస్సు ప్రమాదాన్ని గుర్తుకు తెచ్చింది. 2013 అక్టోబర్ 30న బెంగళూరు నుంచి 51 మంది ప్రయాణికులతో హైదరాబాద్ వెళ్తున్న జబ్బార్ ట్రావెల్స్‌కు చెందిన వోల్వో బస్సులో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. బస్సు ఓ కారును ఓవర్‌టేక్ చేస్తుండగా అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కల్వర్టును ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో డీజిల్ ట్యాంక్ లీక్ అయి పేలుడు సంభవించడంతో ఆ దుర్ఘటనలో మొత్తం 45 మంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. వారిలో అంతా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లే ఉన్నారు. ఈ ప్రమాదంలో కేవలం బస్సు డ్రైవరుతో పాటు ఐదుగురు ప్రయాణికులు మాత్రమే మృత్యుంజయులుగా బయటపడ్డారు.

**డిజైన్ లోపమేనా?**

స్లీపర్ బస్సుల్లో సాధారణంగా 30 నుంచి 36 బెర్త్‌లు ఉంటాయి. అదే మల్టీ యాక్సిల్ బస్సులైతే 36–40 మంది ప్రయాణించవచ్చు. స్లీపర్ బస్సుల్లో 2%ఇ%1 సీటింగ్ ఉంటుంది. ఒక్కో బెర్త్ ఆరు అడుగుల పొడవు,2.6 అడుగుల వెడల్పులో ఉంటుంది. బెర్త్‌లను అనుసంధానించే గ్యాలరీతోనే సమస్య వస్తోంది. గ్యాలరీలు చాలా ఇరుకుగా ఉండటంతో ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే వెళ్లడానికి వీలుంటుంది. దీంతో ప్రమాదాల సమయంలో ప్రయాణికులు ఈ ఇరుకైన ప్రాంతం నుంచి వేగంగా బయటకు రాలేకపోతున్నారు. స్లీపర్ బస్సుల్లో ప్రయాణం సౌకర్యవంతంగానే ఉంటున్నా.. సీట్ల మధ్యలో లిమిటెడ్ స్పేస్ ఉండటం వల్ల బయటికి వచ్చేందుకు ఇబ్బందులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.

# నచ్చినట్లు చేస్తామంటే కుదరదు

- మొదటి పేజీ తరువాయి

ఉంటుందని తేల్చి చెప్పింది. ఈనెల 18 వరకు స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా దుకాణాల కేటాయింపు ప్రక్రియ కొనసాగించవచ్చుంది. దరఖాస్తుల గడువును 18 నుంచి 23వరకు పొడిగిస్తూ ఎక్సైజ్ శాఖ కమిషనర్ జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాలు చేస్తూ హైదరాబాద్‌కు చెందిన డి.వెంకటేశ్వరరావు మరో నలుగురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ ఎన్.తుకారాంజీ శు క్రవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ గడువు పొడిగింపునకు నిబంధనలు అనుమతించవని తెలిపారు. ఏపీలో కూడా ఇదే పరిస్థితి ఉంటే హైకోర్టు గడువు పొడిగింపును రద్దు చేసిందన్నారు. అదనపు అడ్వొకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 18న రాజకీయ బంద్‌కు పిలుపునివ్వడంతోపాటు సాంకేతిక సమస్యలు తలెత్తాయని అందువల్ల గడువు పొడిగించినట్లు తెలిపారు. ఈనెల 18 వరకు 89,343 దరఖాస్తులు వచ్చాయని, పొడిగింపు తరువాత కేవలం 5,793 అందాయన్నారు. ఎంపిక ప్రక్రియలో మార్పులు చేయడానికి ప్రభుత్వానికి అధికారం ఉందన్నారు. ఒక్క రోజు గడువు ఇస్తే సుప్రీంకోర్టు తీర్పులతో సహా ప్రభుత్వ వివరణను ఇస్తామనడంతో న్యాయమూర్తి అనుమతిస్తూ విచారణను శనివారానికి వాయిదా వేశారు.

**దివ్యాంగులకు రిజర్వేషన్‌లపై నోటీసులు**

మద్యం దుకాణాల కేటాయింపులో దివ్యాంగులకు రిజర్వేషన్‌లు కల్పించకపోవడంపై వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వానికి హైకోర్టు శు క్రవారం నోటీసులు జారీ చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన శ్రీనివాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా జస్టిస్ ఎన్.తుకారాంజీ విచారణ చేపట్టారు. పిటిషన్‌పై తేలేదాకా కేటాయింపు ప్రక్రియపై స్టే ఇవ్వాలని పిటిషనర్ న్యాయవాది కోరారు. అదనపు అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ ఇది వాణిజ్యపరమైన అంశమని, రిజర్వేషన్‌లు కేవలం సంక్షేమ పథకాలకే వర్తిస్తాయన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి స్టేకు నిరాకరించారు. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేశారు.

## కర్నూలు బస్సు ప్రమాద బాధితులకు తెలంగాణ ప్రభుత్వం పరిహారం

కర్నూలు వద్ద జరిగిన కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాద బాధితులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. ఈ దుర్ఘటనలో మరణించిన తెలంగాణ వాసుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలూ తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతోందని మంత్రి తెలిపారు. బాధితులకు అవసరమైన సహాయక చర్యలను ప్రభుత్వం అందిస్తుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రైవేట్ బస్సుల మితిమీరిన వేగాన్ని నియంత్రించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు.ఇందులో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో త్వరలోనే ఒక సమావేశం నిర్వహించనున్నట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రైవేట్ బస్సుల భద్రతా ప్రమాణాలు, వేగ నియంత్రణపై కీలక నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. బస్సుల ఓవర్ స్పీడ్‌ను అరికట్టేందుకు ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రైవేట్ ట్రావెల్స్ మధ్య నెలకొన్న అనారోగ్యకరమైన పోటీ కూడా ప్రమాదాలకు ఒక కారణంగా నిలుస్తోందని, దానిని నివారించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు.

# బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

- మొదటి పేజీ తరువాయి

‘ఈ ఘటనలో తెలంగాణకు చెందిన బాధిత కుటుంబాలకు ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం ప్రకటించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగింది. ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు సుశిక్షితులైన డ్రైవర్లను నియమించుకునేలా రవాణాశాఖ ద్వారా ఆదేశాలు జారీ చేస్తాం’ అని తెలిపారు.

గద్వాల కలెక్టర్, ఎస్పీ ఇద్దరూ శు క్రవారం ఉదయం 7 గంటల నుంచి రాత్రి వరకు అక్కడే ఉండి తెలంగాణకు చెందిన మృతులు, క్షతగాత్రుల వివరాలను బాధిత కుటుంబ సభ్యులకు చేరవేశారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సమాచారం అందించడానికి గద్వాల కలెక్టరేట్‌లో 95022 71122, పోలీసు కార్యాలయాల్లో 87126 61828, 91009 01599, 91009 01598తోపాటు కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 91009 01604 హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచామని గద్వాల కలెక్టర్ తెలిపారు.

# మృత్యు శకటం..బైక్ రూపంలో వచ్చిన మృత్యువు

**కర్నూలు, అక్టోబరు 24, పెన్ పవర్:** కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదం రెండు తెలుగు రాష్ట్రాలను తీవ్ర విషాదంలోకి నెట్టింది. మరికొద్ది నిమిషాల్లో గమ్యస్థానాలకు చేరుకుంటామని ప్రయాణికుల అనుకుంటుండగా

బైక్ రూపంలో దూసుకొచ్చిన మృత్యువు

వారిని తిరిగిరాని లోకాలకు తీసుకెళ్లింది. గురువారం రాత్రి 43 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి బెంగళూరుకు బయల్దేరిన ట్రావెట్స్ బస్సులు కర్నూలుకు 10కిలోమీటర్ల దూరంలో ప్రమాదానికి గురైంది. స్పీడ్‌లో ఉన్న బస్సు అదుపుతప్పి అటుగావస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు కాస్తా బస్సులోకి వ్యాపించాయి. గమనించినడ్రైవర్ వెంటనే బస్సును నిలిపి వేశాడు.అయితే ప్రమాద సమయంలో బస్సులోని ప్రయాణికులంతా నిద్రలో ఉన్నారు. డ్రైవర్ బస్సుఆపడంతో నిద్రలేచిన ప్రయాణికులు.. బస్సులో మంటలను చూసి భయపడిపోయారు.కొందరు వెంటనే బస్సులోని ఎమర్జెన్సీ విండోలు ఓపెన్ చేసుకొని బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. మరికొందరు బస్సులోనే చిక్కుకొని ప్రాణాలు కోల్పోయారు.ప్రమాదం నుంచి బయటపడిన వారు తమ కళ్లముందే తోటి ప్రయాణికుల ప్రాణాలు బస్సులో కాలిపోతున్నా.. ఏం చేయాలో అర్థంకాక నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. ఇలా ప్రమాదం నుంచి తప్పించుకున్న జశ్వంత్ అనే ఒక ప్రయాణికులు మాట్లాడుతూ..

ఎమర్జెన్సీ విండో లేకపోతే తాను కూడా బస్సులో కాలిపోయే వాడినని తెలిపారు.ప్రమాదాన్ని గమనించిన స్థానిక వాహనదారులు వెంటనే ఫైర్



సిబ్బంది, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్నపోలీసులు, ఫైర్ సిబ్బంది హుటాహుటినఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే మంటలను అదుపుచేసే ప్రయత్నం చేశారు. చాలా సేపు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. బస్సులో కాలిపోయినమృతదేహాలను వెలికి తీసి హాస్పిటల్‌కు తరలించారు. గాయపడిన వారికి కూడా కర్నూలుప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇప్పటి వరకు ప్రమాదంలో 20 మంది వరకు మృతి చెందినట్టు తెలుస్తోంది. వారిలో 19మృతదేహాలను బస్సు నుంచి వెలికి తీశారు అధికారులు.మృతుల కుటుంబాలకు కేంద్రం ఎక్స్ గ్రేషియాఘోర రోడ్డు ప్రమాదంలో 20 మందికిపైగా ప్రయాణికులు మృతి చెందడం తెలుగు రాష్ట్రాలతో సహా యావత్త దేశాన్నిదిగ్భ్రాంతికి గురిచేసింది. ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు దేశ ప్రధాని నరేంద్ర మోదీ సైతం తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్‌వేదికగా ఆయన పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో జరిగినప్రమాదంలో ప్రాణనష్టం చాలా బాధాకరమని ప్రధాని మోదీ అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలనిప్రార్థిస్తున్నానన్నారు. అలాగే ప్రమాదబాధితులకు ప్రధాని మోదీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల పరిహారం ప్రకటించారు.మరోవైపు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి ద్రౌపతిముర్ము కూడాతీవ్ర విచారం వ్యక్తం చేశారు. కర్నూలు బస్ ప్రమాద ఘటన అత్యంత దురదృష్టకర ఘటన అని ఆమె అన్నారు. ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగేగాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టురాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదిగా రాష్ట్రపతి పోస్ట్ చేశారు

# వీడియో తీసేందుకే శ్రద్ధ

**కర్నూలు, అక్టోబరు 24, పెన్ పవర్:** కర్నూలులో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటన తెలుగు రాష్ట్రాలను కలచివేస్తోంది. 20మందికి పైగా ప్రయాణికులు బస్సులోనే దగ్ధమైన తీరు కన్నీళ్లు తెప్పిస్తోంది. ఈ ఘటన జరిగిన సమయంలో బస్సులో హృదయవిదారక దృశ్యాలపై , ఆ సమయంలో అటుగా

వెళుతూ చూసిన ప్రత్యక్షి హైమారెడ్డి ఏమంటున్నారంటే.. బస్సు తగలబడుతున్న సమయంలో ఏం జరిగిందో.. ఆమె మాటల్లోనే.. నేను పుట్టపర్తి వెళ్లి హైదరాబాద్ తిరిగివస్తున్నాను. మార్గంమధ్యలో కర్నూలుకు సమీపంలో రహదారిపై భారీగా ట్రాపిక్ జామ్ అయ్యింది. ఎందుకు ఇంతలా ట్రాఫిక్ ఆగిందని సందేహం వచ్చింది. నా ప్రక్కన కూర్చున్న డ్రైవర్ కు చెప్పడంతో , అక్కడ బస్సుతగలబడిపోతోంది మేడమ్ అన్నాడు. ఏదైనా సహాయం చేద్దాం అని వెంటనే కారు దిగి, కాలుతున్న బస్సు వద్దకు వెళ్లాను. అప్పటికే

బస్సు ఎగసిపడుతున్న మంటలలో తగలబడిపోతోంది. కొందరు కింద కూర్చుని ఏడుస్తుంటే, మరికొందరు విపరీతంగా టెన్షన్ పడుతున్నారు. ప్రయాణికులు ఎవరైతే ఆ సమయంలో క్రిందకు దూకేశారో , వారి ఫోన్లు బస్సులోనే ఉండిపోవడంతో కాలిపోయాయి.

బస్సు తగలబడుతుంటే.. జనం సెల్ ఫోన్ లో వీడియోలు తీస్తున్నారు..

ఓవైపు బస్సు తగలబడుతుంటే సహాయం చేయాల్సిన జనం చోద్యం చూస్తున్నారు. కనీసం సహాయం కోసం ఫోన్లు లేక ప్రయాణికులు బోరున ఏడుస్తుంటే, చుట్టూ ఉన్న జనం మాత్రం తమసెల్ ఫోన్లలో వీడియోలు తీస్తున్నారు. అంతమంది ఉన్నా, ఎవరూ కనీసం

పోలీసులకు కాల్ చేయలేదు. కంగారులో నా కారులో ఫోన్లు మర్చిపోవడంతో మళ్లీ వెనక్కు వెళ్లి కారులో ఫోన్ తీసుకుని కర్నూల్ ఎస్పీతోటు

ఎస్బీ ఇన్సెక్టర్ కు కాల్ చేశాను. వాళ్లు వెంటనే స్పందించారు. రూరల్ సీఐ బృందంతోపాటు ,ఫైర్ సిబ్బంది హుటాహుటిన

ఘటనా స్దలానికి చేరుకున్నారు. అంబులెన్స్ సైతం చేరుకున్నాయి. హరీష్ అనే వ్యక్తి అక్కడ బాధితుల్లో ఆరుగురిని ప్రవేటు వాహనాల్లో ఆసుపత్రికి తరలించారు. మరో ఐదుగురి అంబులెన్స్ లో ఎక్కించాము. కాసేపట్లో ఎస్పీ, పోలీసు సిబ్బంది ఘటనా స్దలానికి

చేరుకున్నారు.సీట్లలో కూర్చున్న ప్రయాణికులు కూర్చున్నట్లే మాంసపు ముద్దలుగా మారిపోయారు. చాలా దరుణం ఘటన అది. చూస్తే కలచివేసింది. ప్రయాణికులు మాంసపు ముద్దలుగా మారిన పరిస్దితులు చూసి కన్నీళ్లు ఆగలేదు. అస్ధిపంజరాలు అలా సీట్లలోనే

చూస్తే నా వల్ల కాలేదు. ఎవరైనా కుటుంబ సభ్యులను కోల్పోతే, వారి కష్టం ,కడుపుకోత ఎలా ఉంటుందోనని

తట్టుకోలేకపోయాను. సమీపంలో ఆంజనేయ స్వామి గుడి వద్ద ఆగిపోయి ,అక్కడే స్నానం చేయడం జరిగింది.

పోలీసులు సమాయానికి రాకపోయి ఉంటే, కనీసం మిగతావారి ప్రాణాలు కూడా కాపాడలేని పరిస్దితి అక్కడ కనిపించింది.ప్రమాదం జరిగిన సమయంలో విపరీతంగా ట్రాఫిక్ ఆగిపోయింది. పోలీసులు సైతం ఆలస్యమైతే

ఘటనాల స్దలానికి చేరుకోలేని పరిస్దితి ఉండేది. కాసేపటి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

మంటలు ఆర్పేందుకు చాలా సమయం పట్టింది. బస్సు క్రింద బైక్ ఉండిపోయింది. బస్సును ఢీ కొన్న బైక్ పై ఉన్న వక్తి రోడ్డు ప్రక్కన

పడిపోయాడు. ఇదీ జరిగిందంటూ ఆ సమయంలో హృదయవిధారక దృశ్యాలు కళ్లకు కట్టినట్లు చెప్పి, భావోద్వేగానికి గురైన వీడియో సోషల్ మీడియాలో ప్రత్యక్షసాక్షి హేమ పోస్ట్ చేశారు.

# దేశ ప్రగతిలో ప్రధాన భాగస్వాములు మీరే

- మొదటి పేజి తరువాయి

కిషన్‌రెడ్డి నియామకపత్రాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ..రెండేళ్ల క్రితం దీపావళి సందర్భంగా ప్రారంభమైన రోజ్‌గార్ మేళా ద్వారా దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 11 లక్షల మందికి పైగా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించామని తెలిపారు. శుక్రవారం దేశవ్యాప్తంగా 40 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికల ద్వారా 51 వేల మందికి నియామకపత్రాలు ఇచ్చారన్నారు. ప్రైవేటు రంగాల్లో కోట్ల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. ప్రధాని మోదీ స్వప్నమైన వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా ఇప్పటివరకు 1.25కోట్ల మందికి స్కిల్ ట్రైనింగ్ అందించామన్నారు. చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్(తెలంగాణ సర్కిల్) డా.వీణాకుమారి, గోషామహల్ కార్పొరేటర్ డా.బిష్వా సురేఖ, జీఎస్టీ అదనపు డీజీ బసుముఖోపాధ్యాయ, సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ చీఫ్ మేనేజర్ ఎస్.ఆర్.వాజపేయీ, తపాలా శాఖ డైరెక్టర్(ఎకౌంట్స్) సి.సంపార్ తదితరులున్నారు.

# మృతులను గుర్తించేందుకు డీఎన్‌ఏ టెస్ట్ లు

**కర్నూలు, అక్టోబరు 24 పెన్ పవర్:** మరణించిన వారిని గుర్తించేందుకు డీఎన్‌ఏ నమూనాల సేకరిస్తామన్నారు సత్యకుమార్ యాదవ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి. కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరులో జరిగిన ప్రైవేటు బస్సు అగ్ని ప్రమాద

ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంటుకు ఆదేశాలు జారీ చేశారు. పరిస్థితులకు అనుగుణంగా ఘటన స్థలం వద్దే భౌతికకాయాలకు పోస్టుమార్టం నిర్వహించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ఫోరెన్సిక్ వైద్యులనుఘటన స్థలానికి పంపించాం. మృతదేహాల తరలింపునకు మహాప్రస్తానం వాహనాలు కూడా సిద్ధంగా ఉన్నాయి.

చనిపోయిన వారిని గుర్తించేందుకు డీఎన్‌ఏ నమూనాలు కూడా సేకరిస్తున్నాం. 12 మంది స్వల్పగాయాలతో ఆసుపత్రిలో చేరారు. ప్రాథమిక చికిత్సఅనంతరం క్షతగాత్రుల్లో ఆరుగురు డిశ్చార్జి అయ్యారు. బస్సులో(ఎత్తు) నుంచి దిగడంవల్ల ఒకరికి ఎక్కువ దెబ్బలు తగిలాయి. ఆయన ఆరోగ్య పరిస్తితి నిలకడగానే ఉంది" అని మంత్రి సత్యకుమార్ తెలిపారు.కర్నూలులో ట్రావెల్స్ ప్రమాదంపై

హెల్ప్ లైన్ నెంబర్స్ ఏర్పాటు

కర్నూలుజిజిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరులో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటన కు సంబంధించి కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు

కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నం. 08518-277305

కర్నూలుప్రభుత్వ జనరల్

ఆస్పత్రి కంట్రోల్ రూమ్ నం. 9121101059

ఘటనా స్థలి వద్ద కంట్రోల్ రూమ్ నం. 9121101061

కర్నూలు పోలీస్ ఆఫీసు కంట్రోల్ రూమ్ నం. 9121101075

కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి

హెల్ప్ డెస్క్ నంబర్లు: 9494609814

9052951010

# ప్రమాద సమయంలో డోర్ లు తెరుచుకోవాలి

**కర్నూలు, అక్టోబరు 24 పెన్ పవర్:** కర్నూలులో ట్రావెల్స్ బస్సును ఢీకొట్టిన బైక్ నడుపుతున్న వ్యక్తి మృతిచెందాడు. వి కావేరి ట్రావెల్స్ బస్సును ఢీకొన్న పల్సర్ బైక్ నడిపిన వ్యక్తిని శంకర్ గా గుర్తించారు. కర్నూలులోని ప్రజానగర్ కు చెందిన వ్యక్తి శంకర్అని పోలీసులు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ట్రావెల్స్ బస్సు, బైక్ ఢీకొన్నాయి. ఈ క్రమంలో ట్రావెల్స్ కిందకు దూసుకెళ్లిన పల్సర్ బైకును దాదాపు 300 మీటర్ల వరకు ట్రావెల్స్ ఈడ్చుకెళ్లడతోనే ఫ్యూయర్ ట్యాంకు డ్యామేజీ అయి మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. పటాన్‌చెరు నుంచి బయలుదేరిన బస్సు కావేరి ట్రావెల్స్ బస్సు పటాన్ చెరు నుంచి గురువారం రాత్రి 9.30 గంటలకు బయలుదేరింది. బస్సు నెంబర్ 9490 కాగా, దీనికి ఇద్దరు డ్రైవర్లు లక్ష్మయ్య, శివ ఉన్నారు. కర్నూలు జిల్లాలోని కల్లూరు మండలం చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై ట్రావెల్స్ బస్సును బైకు ఢీకొట్టింది.బైకును కొంతదూరం అలాగే ఈడ్చుకెళ్లగా ఫ్యూయల్ డ్యామేజ్ కావడంతో మంటలు చెలరేగి ఊహించని విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 20 మంది సజీవ దహనం కాగా, మరో 20 మంది వరకు గాయపడ్డారు. వీరిలో కొందరు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతదేహాలను గుర్తించేందుకు డీఎన్ఏ టెస్టులు నిర్వహిస్తామని ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. కూటమ ప్రభుత్వం ాధితులకు అండగా ఉంటుందన్నారు.కర్నూల్ బస్సు ప్రమాదంపై కర్నూల్ రేంజ్ ఐజీ కోయ ప్రవీణ్ స్పందించారు. ట్రావెల్స్ బస్సు మ్యానుఫ్యాక్చరింగ్ లోనే లోపాలున్నాయని సంచలన విషయాలు వెల్లడించారు.బస్సులు ప్రమాదాలకు గురైతే.. ప్రయాణికుల ప్రాణనష్టం తక్కువగా ఉండేలా బస్సు నిర్మాణంలో మెటీరియల్ వాడలేదన్నారు. ప్రైవేట్ బస్సుల్లో ముందు జాగ్రత్త చర్యలు కూడా లేవంటూ మండిపడ్డారు. కర్నూలు బస్సుప్రమాదం నుంచి బయటపడింది వీరే కర్నూలు : వేమూరి కావేరి ట్రావెల్స్ అగ్నిప్రమాదానికి గురై కాలిపోయిన ప్రమాదంలో ఎమర్జెన్సీ డోర్ అద్దాలు బద్దలుకొట్టి వారు బస్సు నుంచి కిందకు దూకేసి ప్రాణాలు కాపాడుకున్నారు. సత్యనారాయణ, రామిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నవీన్ కుమార్, అఖిల్, శ్రీలక్ష్మి, హారిక, జష్మిత, అకీర, రమేశ్, జయసూర్య, సుబ్రహ్మణ్యం ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డారని కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్కసారి చిక్కడపల్లి లైబ్రరీకి రావాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్కసారి అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. బట్టలూడదీసి ఊడగొడుతారు అని హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు.ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారు. మోసం చేసారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చిండు. జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసారు. జాబ్ క్యాలెండర్‌లో చెప్పినట్లు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా రేవంత్ రెడ్డి. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్. రాజీవ్ యువ వికాసం వికసించకముందే వాడిపోయింది. జూన్ 2 నాడు 5 లక్షల మంది నిరుద్యోగులకు యువ వికాసం కింద సాయం చేస్తం అన్నడు. మాటలు బోగస్ హామీలు బోగస్ అయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు.అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిండు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది. కొంతమంది నిరుద్యోగులు కూడా నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా జూబ్లీహిల్స్‌లో ఓడించాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సు యాత్ర చేసారు. కాంగ్రెస్‌కు సురుకు పుట్టాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలె. నిరుద్యోగ యువకులే కాంగ్రెస్‌ను ఓడించారనే విషయం రాహుల్ గాంధీకి అర్థం కావాలె. తనతప్పు తాను తెలుసుకునేందుకు మనం కాంగ్రెస్‌ను ఓడించాలె అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.




# ఢిల్లీలో భారీ కుట్రను భగ్నం చేసిన పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశరాజధాని ఢిల్లీ లో పోలీసులు భారీ ఉగ్రకుట్రను భగ్నం చేశారు. నగరంలో ఆత్మాహుతి దాడులకు కుట్ర పన్నిన ఇద్దరు అనుమానిత ఉగ్రవాదులను అరెస్ట్ చేశారు. నిఘా సంస్థల నుంచి అందిన పక్కా సమాచారంతో ఢిల్లీలోని సాదిక్‌నగర్, మధ్యప్రదేశ్‌లోని భోపాల్ ప్రాంతాల్లో ఢిల్లీ పోలీసుల ప్రత్యేక దళం (స్పెషల్ సెల్) సోదాలు చేపట్టింది. ఈ సోదాల్లో ఆత్మాహుతి దాడుల కోసం శిక్షణ పొందుతున్న ఇద్దరు అనుమానిత ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు.నిందితుల్లో ఒకరు భోపాల్‌కు చెందిన అద్నాన్ కాగా.. మరొకరు మధ్యప్రదేశ్‌కు చెందినవారు. వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ఓ రహస్య ప్రదేశంలో విచారిస్తున్నారు. నిందితులకు ఐసిస్‌తో సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. విచారణ సందర్భంగా ఢిల్లీలో ఆత్మాహుతి దాడికి ప్లాన్ చేసినట్లు వారు అంగీకరించినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వారి నుంచి ఆయుధాలు, మందుగుండు సామగ్రితో పాటు పలు ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ ఘటనపై మరింత సమాచారం రాబట్టేందుకు విచారణ చేస్తున్నట్లు వెల్లడించారు.

# ధాన్యం కొనుగోళ్లు చేయాలి

**రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి: ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల: పెన్ పవర్:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 17 తేమ శాతం ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండలంలోని మల్లాపూర్ లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. కేంద్రంలో ధాన్యం కుప్పలు పరిశీలించారు. ఇప్పటి దాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని, టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. గన్ని సంచులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.
కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్, తహసీల్దార్ జయంత్, ఏపీఎంలు సిబ్బంది ఉన్నారు.

# అమర పోలీసు వీరుల త్యాగాలు స్ఫూర్తి దాయకం

**హైదరాబాద్ పెన్ పవర్:** అమర పోలీసు వీరుల త్యాగాలు అందరికీ స్ఫూర్తి దాయకం అని మెట్ పల్లి డీఎస్పీ రాములు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం కోరుట్ల సర్కిల్ పోలీసులు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో కోరుట్ల పోలీసు స్టేషన్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మెట్ పల్లి డీఎస్పీ రాములు ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాన చేసిన వారికి డీఎస్పీ చేతుల మీదుగా పండ్లు, జ్యూస్ లను అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం ప్రాణాలు త్యాగం చేసిన పోలీసులు స్మరించుకోవడం మన కర్తవ్యం అని అన్నారు. పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అందరికీ అభినందనలు తెలియజేశారు.శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అవుతూ ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. సృష్టించలేని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ రక్తదాన శిబిరాలలో సుమారు 100 యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్, ఎస్.ఐ లు చిరంజీవి ,శ్రీధర్ రెడ్డి , జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మంచాల కృష్ణ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చెయ్యాలి.



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలో గోసంరక్షణ చేయాలని గోసంరక్షకులకు భద్రత కల్పించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొమ్ము రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బుగ్గారం మండల కేంద్రంలో సాంబశివ ఆలయ ఆవరణలో ప్రారంభించిన అగస్త్య కామధేను గోశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన తర్వాత ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వంలో ఎంఐఎం గుండాల ఆగడాలు ఎక్కువ అయ్యాయని ప్రభుత్వ అండతో గోరక్షకులపై దాడులు ఎక్కువ అయ్యాయని అన్నారు. గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన రోశయ్య,కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ అందరూ మాముందు మోకరిల్లారని గతంలో ఓవైసీ సోదరులు చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని అన్నారు. పోలీసును పట్టుకొని చంపిన రియాజ్ ను 24 గంటల్లో పట్టుకున్న పోలీసులు అక్రమ తుపాకీతో గోరక్షకున్ని కాల్చిన ఇబ్రహీంను ఎందుకు పట్టుకోలేక పోయారని ఇక్కడ గాయపడ్డ బాధితుడు హిందువు కాబట్టి పట్టుకోలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కొరవడ్డాయని దీనికి నైతిక బాధ్యత వహిస్తూ హోమ్ శాఖ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒకవక్క రాష్ట్రంలో ఉన్న రౌడీ షీటర్లు అందరూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో చేరితే మరికొందరు రౌడీ షీటర్లు సోనూ సింగ్ లాంటి గోరక్షకుల మీద దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారికి పరోక్షంగా ప్రభుత్వం సహకరిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గోశాల వ్యవస్థాపకులు అగస్త్య మహారాజ్,ధర్మపురి పట్టణ బిజెపి అధ్యక్షులు గాజు భాస్కర్, తిరుమందాస్ సత్యనారాయణ,మనోజ్, సుంకం ప్రశాంత్, సూరజ్,విలాసాగపు పోచారాజు, శివకుమార్, సుంకం తిరుపతి, జగదల వినోద్ తదితరులు పాల్గొన్నారు

## నిరాదరిస్తున్న కన్న కూతురు.



**జగిత్యాల పెన్ పవర్:** రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన రాండ్ల గంగరాజు అనే వృద్ధురాలిని ఆమె కూతురు సుమలత నిరాదరిస్తూ, తిట్టి, కొట్టి ఇంట్లోంచి గెంటివేసిందని జగిత్యాల జిల్లా కేంద్రం లో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించింది.. తన భర్తను మభ్యపెట్టి ఒక ఎకరం 36 గుంటల భూమిని తమ కూతురు సుమలత తన కొడుకు పేరిట గిఫ్ట్ డీడ్ చేయించుకుందని, అట్టి డీడ్ రద్దు చేయాలని రోదిస్తూ విలేకరుల తో చెబుతూ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేయగా ఆ కూతురు పై వయోవృద్ధుల రక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, ప్రతినిధులు విశ్వనాథం, ప్రకాష్ రావు, విజయలక్ష్మి, రాధ, తదితరులున్నారు.

# ఆ కుటుంబం అంతా మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం అనేక కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో నెల్లూరు జిల్లాకు చెందిన తల్లిదండ్రుల సహా ఇద్దరు పిల్లలు కూడామరణించారు. మృతులు వింజమూరు మండలంగొల్లవారిపల్లికి చెందిన గొల్ల రమేశ్ (35), అనూష (30), మన్విత (10), మనీశ్ (12)గా పోలీసులు గుర్తించారు. ఆ వెంటనే వారికి బంధువులుకు సమాచారంఇచ్చారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. నిన్న రాత్రి హైదరాబాద్ నుంచి బెంగళూరు బయల్దేరిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు.. కర్నూలు జిల్లా సమీపంలోకి రాగానేఅదుపుతప్పి బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే మంటలు చెలరేగాయి. దీంతో ఆ మంటలు బస్సు మొత్తం వ్యాపించాయి. ఈప్రమాదంలో 20 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోగా మరో 21 మందిగాయాలతో బయటపడ్డారు. మృతి చెందిన వారిలో 11 మంది ఆచూకీ లభించగా మరో 9 మంది వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు

## ట్రావెల్స్ యజమానులకు మంత్రి పొన్నం వార్నింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:** కర్నూల్ జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో ట్రావెల్స్ యజమానులకు మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరికలు జారీ చేశారు. ఫిట్నెస్, ఇన్సూరెన్స్ విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని తెలిపారు. బస్సు యజమానుల నిర్లక్ష్యం వల్ల ఏదైనా జరిగితే.. హత్య నేరం కింద కేసులు పెట్టి లోపలేస్తామని మంత్రి పొన్నం హెచ్చరించారు. స్పీడ్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, ప్రయాణికుల జీవితాలతో చెలగాటంఆడొద్దని సూచించారు. రవాణా శాఖ తనిఖీలు చేస్తే వేధింపులని ట్రావెల్స్ యజమానులు ఆరోపిస్తున్నారని పొన్నం కీలక వ్యాఖ్యలు చేశారు. దాని వల్ల ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వివరాలు లభించడం లేదని మండిపడ్డారు. ప్రమాదానికిగురైన బస్సు ఒడిషాలో రిజిస్ట్రేషన్ అయిందని పేర్కొన్నారు. తెలంగాణ, ఏపీ, కర్ణాటక రవాణా మంత్రులతో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రమాదాల నివారణ కోసం చర్యలు చేపడతామని మంత్రి పొన్నంఉద్ఘాటించారు. కర్నూలు ఘటనపై సమగ్ర విచారణ జరపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బస్సు ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. బస్సుల్లో భద్రతా చర్యలపై నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. బస్సుల ఓవర్స్పీడ్ నియంత్రణకు కమిటీ వేస్తున్నట్లు పొన్నం ప్రకటించారు. ప్రైవేట్ ట్రావెల్స్ వ్యవస్థను నియంత్రించే ప్రయత్నం చేయడానికి సిద్ధం అవుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# స్కాన్ చేసి నకిలీ మద్యం బాటిళ్లను గుర్తించొచ్చు

**హైదరాబాద్ పెన్ పవర్:**
మండల పరిధిలో ముగతి గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజవర్గ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ముగతి గ్రామం స్టార్ వైన్స్ షాప్ దగ్గర ఎక్సైంజ్ సురక్ష
యాప్ గురించి మండల కన్వీనర్ ఖాసీంవలీ ఎమ్మిగనూరు ఎక్సైంజ్ డిపార్ట్మెంట్ ఎస్సై ఇస్మాయిల్, ఎస్సై నాయుడు వివరిస్తున్నట్లు తెలిపారు..నాణ్యమైన మద్యమే వినియోదారుడికి చేరాలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలుతీసుకుంటోంది. కొన్న వెంటనే దుకాణం వద్దే మద్యం చెక్ చేసుకునేందుకు వీలు కల్పించింది. ఈక్రమంలోనే ఓ సరికొత్త యాప్‌ను తీసుకువచ్చింది. దీని ద్వారా వినియోగదారుడు తాను కొనే మద్యం అసలైందా... లేక
నకిలీదా అనే విషయం అక్కడికక్కడే తెలిసిపోతుంది. యాప్ ద్వారా స్కాన్ చేస్తే చాలు తాను కొన్న లిక్కర్ బాటిల్ సమస్త వివరాలు కస్టమర్ కళ్ల ముందు కనిపించేలా ఈ యాప్‌ను రూపొందించారు. దాని ధర..? ఎక్కడ
తయారైంది...?, ఏ బ్రాండ్..? ఏ డిపో



నుంచీ సప్లై చేశారు..? ఇలా అన్ని వివరాలు ఇట్టే తెలిసిపోతాయి. ఇదే ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్. విపక్షాలు చేస్తున్న నకిలీ మద్యం గగ్గోలుకు, ఇతర ప్రశ్నలకు ఈ యాప్
%సమాధానం చెప్పనుంది. ఇది అటు కస్టమర్లు తాము తాగే లిక్కర్ నాణ్యతను తెలుసుకునేందుకు, రిటైల్ దుకాణదారుల అమ్మకాలు తెలుసుకోడానికి ప్రభుత్వం దీన్ని తీసుకొచ్చిందిఎవరైనా ఈ ఎక్సైజ్ సురక్ష యాప్‌నుసులభంగా వాడొచ్చు. కస్టమర్లు తమ ఆండ్రాయిడ్ ఫోన్లలోని ప్లే స్టోర్‌లోకి వెళ్లి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలి. యాప్ ఇన్‌స్టాల్ అవగానే కస్టమర్, రిటైలర్ ఆప్షన్లు చూపుతుంది. కస్టమర్ ఆప్షన్
ఎంపిక చేయాలి. తర్వాత కస్టమర్లు తాము కొనుగోలు చేసే బాటిల్‌పై ఉన్న హీల్ స్టిక్కర్(హోలోగ్రామ్)ను యాప్‌లోని స్కానర్ ద్వారా స్కాన్ చేయగా...కింద సెక్యూరిటీ కోడ్(క్యాప్చా)ను ఎంటర్ చేయగానే ఆ బాటిల్‌వివరాలు అన్నీ ప్రత్యక్షం అవుతాయి. ఈ కార్యక్రమంలో ధర్మపురం గోపాల్, నది కైరవాడి వీరేష్ ,దావీద్ ,లచ్చప్ప, చిన్న రాముడు ,తదితరులు పాల్గొన్నారు

# దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహించం

జగిత్యాల, అక్టోబర్, 24,
ఆత్మగౌరవం కంటే తమకు ఏది ముఖ్యం కాదని, దళిత జాతి ఆత్మ గౌరవానికి ఆటంకం కలిగితే ఎంతటి పోరాటానికైనా సిద్ధ మని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, నాయకులు స్పష్టం చేశారు. ఆత్మగౌరవ విషయంలో రాజీపడటమంటే ప్రాణం లేని నిర్జీవంతో సమానమని అభిప్రాయపడ్డారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ, జిల్లా అధ్యక్షులు దుమల గంగారం మాదిగ ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయిపై జరిగిన దాడి దేశంలోని దళిత ప్రజలందరిపై జరిగిన దాడిగా చూస్తున్నామని, ఇది దేశ ప్రజాస్వామిక విలువలపై, రాజ్యాంగ స్ఫూర్తిపై దాడి జరిగినట్లేనని వీరు అన్నారు. జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ నవంబర్, 01,న హైదరాబాద్ లో దళితుల ఆత్మగౌరవ మహా నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. కోర్టులో విచారణ జరుగుతున్నప్పుడు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పై రాకేష్ కిషోర్ అనే అతను ఒక అడ్వకేట్ అయి ఉండి బూటును విసిరేశాడు. రాకేష్ కిషోర్ అడ్వకేట్ వృత్తిని రద్దు చేయాలని, కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్ మాదిగ, జిల్లా కార్యదర్శి సొంగేపు ముత్తు, ఉమెన్ రైట్స్ రాష్ట్ర నాయకులు నక్క గంగారం, జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బొల్లారపూ దివాకర్, మాదిగ, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజేష్, తదితరులు పాల్గొన్నారు..

# పరిశోధనలకు నిలయం హైదరాబాద్



**హైదరాబాద్ పెన్ పవర్:**
అత్యంత వైవిధ్యమైన సాంకేతిక పరిశోధనలకు హైదరాబాద్ నిలయ మని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. జూబ్లీహిల్స్లోని జేఆర్సీ కన్వెన్షన్ వద్ద రెండు రోజుల పాటు బయో ఇన్స్పైర్డ్ ఫ్రాంటియర్స్ 2025
పేరిట ఓ అంతర్జాతీయ సదస్సును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. గ్లోబల్ ఈవెంట్స్ ఆఫ్ పయనీరింగ్ అండ్ అడ్వాన్సింగ్ క్వీన్స్ (జియోప్యాక్) సంస్థ చెక్ ఏరోస్పేస్తో కలిసి నిర్వహిస్తున్న ఈ సదస్సులో భట్టి
విక్రమార్క మాట్లాడుతూ నగరంలో విస్తృత శ్రేణి శాస్త్ర సాంకేతికత కారణంగానే ఎన్నో అంకుర సంస్థలు ఇక్కడ అవతరించాయన్నారు. ప్రపంచంలో అత్యున్నత ఐటీ, ఫార్మా, లైఫ్సైన్సెస్, రక్షణ సంస్థలు కూడా ఇక్కడ కొలువై ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధికి అవసరమైన మద్దతును అందిస్తుందని తెలిపారు. ఐఎస్ఈ – రేడియేషన్ ఎక్స్పర్ట్ సంస్థ వ్యవస్థాప కురాలు, సీఈఓ ఇరీన్ షీడర్ మాట్లాడుతూ అంతరిక్షంలో
రేడి యేషన్, అది వ్యోమగాములపై చూపే ప్రభావం గురించి వివరించారు. ఇండియన్ ఏరోస్పేస్ స్టార్టప్ స్పేస్ కిడ్జ్ ఇండియా వ్యవస్థాపకురాలు, సీఈఓ డాక్టర్ కేశన్ మాట్లాడుతూ తామి ప్పటికే 19 బెలూన్ శాట్స్తో పాటుగా3 సబ్ ఆర్బిటల్ పేలోడ్స్ను అంతరిక్షంలోకి పంపామని, ఇవన్నీ విద్యార్థుల చేత ప్రయోగించబడినవేనన్నారు.

# వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి




**హైదరాబాద్ పెన్ పవర్:** వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ( ఏఐకేఎస్) వైయస్సార్ కడప జిల్లా సమితి విజ్ఞప్తి చేసింది. శుక్రవారం కడప నగరం ఎద్దుల ఈశ్వర్ రెడ్డి హాల్ నందు
రైతు సంఘం నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి. సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్ లు మాట్లాడుతూ జిల్లాలో సెప్టెంబర్నెల నుండి కురుస్తున్న వర్షాలకు ప్రధానంగా ఉల్లి పంట దెబ్బతినిందని ఇతర పంటలకు పెద్దగా నష్టం లేనప్పటికీ, 4 -5 రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలకు ఉల్లి, మొక్కజొన్న, సజ్జ, టమోటా, వరితోపాటు అన్ని
రకాల పంటలు దెబ్బతిన్నాయని, మొక్కజొన్న పంట కోతలు పూర్తయి గింజలను కల్లాలలో ఆరు బోసుకోగా వర్షానికి మొలకలు వచ్చాయని, మొక్కజొన్న పండించిన రైతుల బాధ వర్ణనాతీతమని, అన్ని రకాల పంటలు వర్షానికి దెబ్బతిని వారి పరిస్థితి కూడా అగమ్య గోచరంగా ఉందని కావున నష్టపోయిన ప్రతి పంటకు నష్టపరిహారాన్ని ప్రస్తుతం ఇస్తున్న దానికంటే రెట్టింపు ఇవ్వాలని, పంట పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగాయని దానిని
దృష్టిలో ఉంచుకొని పరిహారాన్ని పెంచి ఇవ్వాలని, రబీ సీజన్లో , ఖరీఫ్ పంటల నష్టపోయిన వారికి 90% సబ్సిడీతో విత్తనాలను, ఎరువులను వారికి అందించి ప్రభుత్వం అన్ని విధాలుగా వారిని ఆదుకోవలసిన బాధ్యతఉందని వారు మాట్లాడారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టీ. రామ్మోహన్ రెడ్డి, కట్ట యానాదయ్య, ఈ . బాల చంద్రయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పి. చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు బి.రామాంజనేయుల రెడ్డి, భద్రయ్య, పక్కీరప్ప పాల్గొనడం జరిగింది.

## మార్పులకు తగ్గట్టుగా నైపుణ్యాలు సాధించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** అనూహ్య మార్పులు తీసుకువస్తున్న సాంకేతిక యుగంలో విద్యార్థులు ఎప్పటికప్పుడు నైపుణ్యాలు మెరుగు పర్చు కుంటూ ముందుకు సాగాలని విద్యారంగ నిపుణులు సూచించారు. నగరానికి చెందిన శివ శివానివిద్యాసంస్థల పీజీడీఎమ్ విద్యార్థుల కోసం కొంపల్లిలో స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ విద్యావి ధానానికి అనుగుణంగా విద్యార్థుల్లోనూ, విద్యావిధానంలోనూ మార్పులు రావాల్సిన అవసరం ఉందనిఅభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పట్టాల ప్రదానంతో పాటు మెరిట్ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, ప్రోత్సాహకాలను అందించారు. ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్చైర్మన్ టీజీ సీతారాం వర్చువల్ హాజరయ్యారు.

## డిజైన్ లోపం.. ఆ 2 నిమిషాలే కీలకం:

### 'స్లీపర్'లో ఎందుకీ ప్రమాదాలు..?

**హైదరాబాద్ పెన్ పవర్:** కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న బస్సు దుర్ఘటన అనేక కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగిల్చింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో శు క్రవారం తెల్లవారుజామున మంటలు చెలరేగి పలువురు సజీవ దహనమైన సంగతి తెలిసిందే. సరిగ్గా 10 రోజుల క్రితం రాజస్థాన్లోనూ ఇదేతరహా ప్రమాదం జరిగి 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇవే కాదు.. గత కొన్నేళ్లుగా స్లీపర్ బస్సుల్లో జరుగుతోన్నప్రమాద ఘటనలు ప్రయాణికుల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. వీటి నిర్వహణకు కఠిన నిబంధనలు తీసుకురావాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.మరి ఈ ప్రమాదాలకు కారణాలేంటి..?

**డిజైన్ లోపమేనా..?**
సాధారణంగా స్లీపర్ బస్సుల్లో 2%ఇ%1 సీటింగ్ ఉంటుంది. 30 నుంచి 36 బెర్తులు ఉంటాయి. అదే మల్టీ యాక్సిల్ బస్సులైతే 36–40 మంది ప్రయాణించవచ్చు. ఒక్కో బెర్త్ ఆరు అడుగుల పొడవు.. 2.6 అడుగులవెడల్పులో ఉంటుంది. అయితే బెర్త్లను అనుసంధానించే గ్యాలరీతోనే ఇక్కడ సమస్య. ఈ గ్యాలరీలు చాలా ఇరుకుగా ఉండటంతో ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే వెళ్లడానికి వీలుంటుంది. ప్రమాదాల సమయంలోప్రయాణికులు ఈ ఇరుకైన ప్రాంతం నుంచి వేగంగా బయటకు రాలేకపోతున్నారు. స్లీపర్ బస్సుల్లో ప్రయాణం సౌకర్యవంతంగానే ఉంటున్నా.. సీట్ల మధ్యలో పరిమిత స్థలం వల్ల ప్రయాణికుల కదలికలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్లే ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువమంది లోపల చిక్కుకుపోతున్నారని అభిప్రాయపడుతున్నారు.ఇక, స్లీపర్ బస్సుల ఎత్తు కూడా మరో సమస్యగా మారుతోంది.సాధారణంగా వీటి ఎత్తు 8-9 అడుగుల వరకు ఉంటోంది. ఒకవేళ బస్సు ఉన్నట్టుండి ఒక వైపునకు ఒరిగిపోయినప్పుడు.. ప్రయాణికులు కిటికీలను లేదా ఎమర్జెన్సీ ఎగ్జిట్లను చేరడం కష్టంగా మారుతోంది. ఈ ఎత్తువల్ల రెస్క్యూ ఆపరేషన్కు కూడా ఆటంకం కలుగుతోంది. బస్సు ఎక్కి ప్రయాణికులను బయటకు తీసేలోపు మృతుల సంఖ్య పెరుగుతోందని నిపుణులు భావిస్తున్నారు.
అలసట.. మగత..300 నుంచి 1000కిలోమీటర్ల దూరం ఉండే ప్రయాణాలకు స్లీపర్ బస్సులను అధికంగా వినియోగిస్తున్నారు. సాధారణంగా ఈ బస్సులు రాత్రి వేళల్లోనే ఎక్కువగా ప్రయాణిస్తాయి. దీంతో డ్రైవర్కు అలసట లేదా మగత వచ్చే ముప్పు కూడాఎక్కువగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. అధునాతన బస్సుల్లో డ్రౌజీనెస్ అలర్ట్ సిస్టమ్లను ఏర్పాటుచేస్తున్నా.. వాటి పనితీరు, సామర్థ్యంపై ఇంకా అనుమానాలు ఉన్నాయి. డ్రైవింగ్ సమయంలో తాము నిద్రమత్తులో ఉంటున్నామని 25శాతం మంది డ్రైవర్లు అంగీకరించినట్లు 2018లో నిర్వహించిన ఓ సర్వేలో వెల్లడైంది. అర్ధరాత్రి తర్వాత నుంచి ఉదయం 6 గంటల్లోపు డ్రైవర్లు నిద్రలోకి జారుకునే అవకాశం ఉందని పలుఅధ్యయనాలు పేర్కొన్నాయి.

## అనుమతులు లేని అదనపు అంతస్థు నిర్మాణాన్ని అడ్డుకున్న ప్లానింగ్ సిబ్బంది

**హైదరాబాద్ పెన్ పవర్:** నగరపాలక సంస్థ పరిధిలోని సరోజినీదేవి లేఔట్ నందు అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నాల్గవ అంతస్థు నిర్మాణాన్ని శుక్రవారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బంది అడ్డుకున్నారు. నగరంలోని సరోజినీదేవి లేఔట్ నందు అనుమతులు లేకుండా మరో అంతస్థు నిర్మాణాలు జరుగుతు న్నట్లు సమాచారం అందడంతో కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాల మేరకు పరశీలించామని డిసిపి ఖాన్ తెలిపారు. అక్కడ జరుగుతున్న అదనపు నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేక పోవడంతో సెంట్రింగ్ వర్క్ తొలగించి నిర్మాణాలను అడ్డుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మూర్తి, టిపిఓ వంశీ, టిపిబిఓ సంతోష్, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు

## ప్రమాద ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రమాదం నుంచి 27 మంది సురక్షితంగా బయటపడ్డారు. 19 మంది ప్రాణాలు కోల్పోయారు. బస్సు డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నాడు.. ప్రమాదంపై దర్యాప్తు జరుగుతోందని హోం మంత్రి అనిత అన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు.

అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. టూవీలర్ను బస్సు ఢీకొనడంతో మంటలు చెలరేగాయి.. ప్రమాదం ఎలా జరిగిందో తేల్చేందుకే 4 బృందాలు పనిచేస్తున్నాయి. ఏపీకి చెందిన మృతులకు రూ.5 లక్షలు, గాయపడ్డవారికి రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందిస్తాం. తెలంగాణ, కర్ణాటక ప్రభుత్వాలు కూడా వాళ్ల ప్రయాణికులకు ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నాయని అన్నారు.

ఉదయం 6 గంటలకు ఘటనాస్థలికి వచ్చి పరిస్థితిని సమీక్షించాం. బస్సులో 36 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నారులు ఉన్నారు.. మృతుల్లో బాపట్ల, నెల్లూరు, కోనసీమ జిల్లాల వాళ్లు ఉన్నారు. ఒక మృతదేహాన్ని ఇంకా గుర్తించాల్సి ఉంది.. గుర్తుపట్టలేని విధంగా మృతదేహాలు కాలిపోయాయి. మృతదేహాలు గుర్తించేందుకు బృందాలు ఏర్పాటు చేశాం.. ప్రమాదంపై 16 ఫోరెన్సిక్ బృందాలు ఏర్పాటు చేశాం. బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్నాం.. మృతుల కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి అని అన్నారు.

బస్సుకు ఆలిండియా పర్మిట్, ఫిట్నెస్ పత్రాలు ఉన్నాయి.. నిందితులు అందరిపై చర్యలు ఉంటాయి.. ఇప్పటికే కేసులు పెట్టాం. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.. ప్రమాద ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ వేస్తామని అన్నారు.

## మైనర్ ని వేదించినందుకు అరెస్ట్, పోక్సో కేసు నమోదు :

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాద్రి అపార్ట్మెంట్ లోని కోలా దిలీప్ కుమార్ (28) పై ఒక మైనర్ బాలికను వేదిస్తూ తనని ప్రేమించమని, లేకపోతే చంపేస్తానని వేదింపులకు గురి చేస్తున్నాడనే బాలిక తల్లి పిర్యాదు మేరకు విచారించి, నిజమని నిర్ధారణతో ఇతనిని అరెస్ట్ చేసి పోక్సో చట్టం క్రింద కోర్టుకు హాజరు పరుస్తున్నట్టు తిరుపతి అడిషన్ ఎస్పి రవిమనోహరాచారి తెలిపారు. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం డిఎస్పి ప్రసాద్, సిఐ చిన గోవింధ్ లతో కలిసి కేసు వివరాలను ఏఎస్పి వివరించారు. సదరు ముద్దాయికి ఇది వరకే పెళ్ళి అయ్యిందని, ఈ నెల 22వ తేది రాత్రి సదరు మైనరు బాలికను బెదిరించడంతో, ఆమె కేకలు వేయడంతో పరారు అయ్యాడని, బాలిక తల్లి పిర్యాదు చేయడంతో, 23వ తేది అరెస్ట్ చేసి, నేడు కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు అడిషన్ ఎస్పి రవిమనోహరాచారి తెలిపారు. తిరుపతి జిల్లాలో బాలికల పట్ల గాని, మహిళల పట్ల గాని ఎవరైన అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకునులే తగు చర్యలు తీసుకోవాలని ఇది వరకే తిరుపతి జిల్లా ఎస్పి సుబ్బరాయుడు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

# భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి.



**హైదరాబాద్ పెన్ పవర్:** వైయస్సార్ కడప జిల్లాలో గత నాలుగు రోజులుగా తుఫాను కారణంగా భారీ వర్షాలు కురవడంతో పెన్నా పాపాగ్ని కుందు నది పరివాహక ప్రాంతాల్లో చేతికొచ్చిన వరి ఇతర పంటలకు నష్టం పోయిన రైతులను అన్ని
విధాలుగా ఆదుకోవాలని శుక్రవారం నాడు ఇంచార్జ్ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.రామమోహన్ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల ప్రకారం
16 మండలాల పరిధిలో 71 గ్రామాలలో 2711 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నట్లు ప్రకటించారన్నారు. ఇందులో వరి పంట 1971 హెక్టార్లలో , మొక్కజొన్న 41 హెక్టార్లలో, కంది 258 హెక్టార్లలో,
ుసుము 228 హెక్టార్లలో, వేరుశనగ 134 హెక్టార్లలో, పత్తి 81 హెక్టార్లలో వర్షపు నీరు నిల్వ వల్ల దెబ్బతిన్నాయన్నారు.

వాస్తవంగా క్షేత్రస్థాయిలో ఇంకా ఎక్కువగా పంటలు నష్టపోయినట్లు తెలుస్తున్నదన్నారు .
వ్యవసాయ శాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటన చేస్తే ఇంకా ఎక్కువ సమాచారం వచ్చే అవకాశం ఉందన్నారు.కాబట్టి రైతు సేవా కేంద్ర అధికారులు క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితి ఆధారంగా నష్టపోయిన రైతులపంట పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతుల కు నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు .

దెబ్బతిన్న వరి, మొక్కజొన్నను ప్రభుత్వమే మార్క్‌పేడ్ద్వారా కొనుగోలు చేయాలన్నారు.
వర్షం కారణంగా కూలిన మట్టి మిద్దెల స్థానంలో హౌసింగ్ స్కీం ద్వారా ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
సాగు చేసిన మినుము,కంది,వేరుశనగ, పత్తి, మొక్కజొన్న అక్కడక్కడ వేసిన పప్పు శనగ పంటలకు నష్టపరిహారం అంచనా వేసి తక్షణమే చెల్లించాలన్నారు. వర్షాల కారణంగా ప్రజారోగ్య మీద శ్రద్ధ పెట్టి మెడికల్ క్యాంపులు తక్షణమే ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు.చాపాడు మండలంలోని సీతారాంపురం గ్రామంలో మార్తల చంద్ర ఓబులరెడ్డి ఇల్లు కూలి మృతి చెందిన పాడి గేదెలకు నష్టపరిహారం చెల్లించాలన్నారు.కడప నగరం చిన్నచౌక్ ఎస్టీ కాలనీలోపుల్లయ్య ఇల్లు, బి.కోడూరు మండలం రామసముద్రం పంచాయతీ ఎస్టీ కాలనీలో రెండు స్లాబుల ఇండ్లు మధ్యలో కూలిపోయాయని , వారికి కూడా నష్టపరిహారం చెల్లించాలన్నారు.
మైలవరం మండలంరామచంద్రయ్యపల్లె లో చిన్న బాల సుబ్బరాయుడుకు చెందిన ఒక మట్టి మిద్దె కూలిపోయినదని నష్టపరిహారం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నష్టపోయిన రైతాంగానికి అన్ని విధాలుగాఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.దస్తగిరిరెడ్డి, పార్టీ కడప నగర నాయకులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపేట, బద్రిపల్లె లో డిటియఫ్ టీమ్ పర్యటన





**హైదరాబాద్ పెన్ పవర్:**
చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని లక్ష్మీపేట, చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని బద్రిపల్లె సచివాలయంల పరిధిలో లక్ష్మీపేట, బద్రిపల్లె సచివాలయంల పరిధిలో అన్ని రకాల రికార్డ్స్, రిపోర్ట్స్, రిజిస్టర్స్ , పైన రివ్యూ చేసినట్లు జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ అధికారి నాగశశి భూషణ్ రెడ్డి తెలియజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ నాగశశి భూషణ్ రెడ్డి మాట్లాడుతూ చాపాడు మండలంలోని నక్కలదిన్నె, బద్రిపల్లె సచివాలయాలలో వైద్య సిబ్బంది ఆరోగ్య సేవలు,ఆ సేవలు అంతర్జాలంలో నమోదు ప్రక్రియ, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలను, వైద్య సిబ్బంది నైపుణ్యతను నాగశశి భూషణ్ రెడ్డి పర్యవేక్షించి సంతోషం వ్యక్తం చేశారు.

జిల్లా గణాంకాదికారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందుతున్న సేవల గురించి తెలుసుకోవడం, వైద్య సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. జిల్లా ప్రోగ్రామ్ అధికారి నారాయణ మాట్లాడుతూ ప్రతి గర్భిణి మహిళలను, బాలింతలను అంతర్జాలంలో నమోదు చేయాలని నక్కలదిన్నె, బద్రిపల్లె వైద్య సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. డిపిహెచ్ ఎన్ శాంతిలత మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు, నిర్వహించే విధంగా చేయాలని, పాఠశాలలో, కాలేజీలలో చేయాలని రక్త హీనత లేకుండా, ఐరన్ పోలిక్ మాత్రలు అందచేయాలని ఆమె సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా యం ఐ ఎస్ అధికారి రాజశేఖర్ మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం
రాఘవయ్య, ఆశా నోడల్ పర్సన్ సుకన్య, సూపర్ వైజర్స్ టి.ప్రసాద్, భవాని, లక్ష్మీదేవి, బాబురెడ్డి , యంఎల్ హెచ్ పి లు, ఎ ఎన్ యం లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన మల్లేపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు....

హైదరాబాద్ పెన్ పవర్:స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బద్వేల్ లో జరిగిన డివిజన్ స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీల్లో మల్లెపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అరుణ్ కుమార్, కార్తీక్, సుధీర్, భరత్ కుమార్ గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.వీరిని పాఠశాల హెచ్ఎం లక్ష్మీదేవి,మల్లెపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సోమిరెడ్డిపల్లె ప్రవీణ్ (ఫిజికల్ సైన్స్), పాపయ్య (సోషల్) తదితర ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాపయ్య, ప్రవీణ్ లతో పాటు గత పిఈటి విజయవాణి ప్రస్తుత పిఈటి శ్రీకాంత్ రెడ్డి సహకారంతో తాము జిల్లా స్థాయికి ఎంపికయ్యామన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలి:

హైదరాబాద్ పెన్ పవర్: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కళాశాల, పాఠశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో హాజరై కలెక్టరేట్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు.
అనంతరం పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో రంగోలి, వాల్ పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.
ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని, ఇందులో భాగంగా జిల్లాలో వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున ఈ అవగాహన కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారని తెలిపారు.
వివిధ రకాల ఒత్తిళ్ల కారణంగా అనేకమంది డ్రగ్స్ కు బానిసలవుతున్నారని అన్నారు. మత్తు పదార్థం మానసికంగా, శారీరకంగా తీవ్ర నష్టం చేస్తుందని తెలిపారు. సమస్యను పరిష్కరించుకునేందుకు, ఒత్తిళ్లను అధిగమించేందుకు అనేక మార్గాలు ఉన్నాయని అన్నారు. స్నేహితులతో మాట్లాడడం, పుస్తకాలు చదవడం సామాజిక సేవ వంటి వాటితో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. మత్తు పదార్థాల నివారణకు జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం విధులు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజా రక్షణ కోసం పోలీసు వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు జిల్లాలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. డ్రగ్ సంబంధిత సమాచారం నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం స్వచ్ఛంద సంస్థలు, అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. కరీంనగర్ జిల్లాలో ఉన్నతాధికారులు మత్తు పదార్థాల అనర్థాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ చాలా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం యువత, విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతుందని, వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతుందని అన్నారు. విద్యార్థులు, యువత ఒత్తిడిని అధిగమించేందుకు స్నేహితులు, తల్లిదండ్రులతో మాట్లాడటం, పుస్తకాలు చదవడం క్రీడలు, ఆటలు ఆడడం వంటివి అలవర్చుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల నివారణకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు మత్తు పదార్థాల నివారణ పై చేసిన నృత్య రూపకం ఆకట్టుకుంది.

# రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్ పెన్ పవర్:
రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తాజా వాతావరణ నివేదిక ప్రకారం, బంగాళాఖాతంలోని ఆగ్నేయ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న 24 గంటల్లో మరింత బలపడి స్పష్టమైన అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రానున్న ఐదు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా దక్షిణ తీర ఆంధ్రప్రదేశ్ మరియు రాయలసీమ జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ వర్షాల ప్రభావం తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, వైఎస్సార్ కడప, నంద్యాల, కర్నూలు, గుంటూరు, బాపట్ల, కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. వర్షాల సమయంలో నీట మునిగిన ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు మరియు చెరువులు, జలాశయాల వద్ద ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.
రానున్న అక్టోబర్ 27 నుండి 29 వరకు కొన్నిచోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలు




అత్యవసరమైనపుడు తప్ప బయటకు వెళ్లవద్దని, వర్షాల సమయంలో పిల్లలను నీటి ప్రవాహాల దగ్గర ఆడనివ్వరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే సముద్ర తీర ప్రాంతాల్లో గాలి వేగం గంటకు 35%-%45 కిలోమీటర్ల వరకు, గాలివానల సమయంలో 55 కిలోమీటర్ల వరకు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కారణంగా మత్స్యకారులు రాబోయే మూడు రోజులపాటు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు.
వర్షాల ప్రభావంతో రోడ్లు, విద్యుత్, తాగునీటి సరఫరా మరియు రవాణా వ్యవస్థల్లో అంతరాయాలు కలగవచ్చని, అందుకుగాను అన్ని శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని, 24/7 అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ప్రమాద పరిస్థితులు గమనించినా తిరుపతి కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్: 0877-2236007 ను సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లా ప్రజలందరూ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తమ ప్రాంత అధికారులను సంప్రదించాలనీ, అవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలు మానుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విపత్తు సమయంలో తగిన విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి గంటకు నివేదికలు సమర్పించాలని, అప్రమత్తత చర్యలలో ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రజల రక్షణ, ఆహారం, నీరు మరియు ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని, ఈ నియమాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీనితో పాటు రానున్న ఐదు రోజుల పాటు వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు

# కోటి సంతకాల రచ్చబండ తో వైకాపా రణభేరి.

హైదరాబాద్ పెన్ పవర్:కోటి సంతకాల రచ్చబండతో వైకాపా రణభేరి మోగిస్తోందని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండెంలో వైకాపా ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూకూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలూ ఇబ్బందులు పడుచున్నారు.సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం. పిలుపునిచ్చారు.జగన్ 2.0లో కార్యకర్తలే బలం %-% ఎక్కడైనా కష్టమొస్తే తోడుంటా: శ్రీకాంత్ రెడ్డి భరోసా ఇచ్చారుచిన్నమండెం మండలం చిన్నమండెం, దేవగుడిపల్లె, చినర్సుపల్లె గ్రామాల ప్రజలు , వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో జరిగిన రచ్చబండ కోటి సంతకాల కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించారు.కూటమి ప్రభుత్వం మెడికల్ విద్యను కార్పొరేట్ హస్తాలకు అప్పగించే కుట్రలో భాగంగా పనిచేస్తోందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. చిన్నమండెం మండలం లోని చిన్నమండెం, దేవగుడిపల్లె,చినర్సుపల్లె గ్రామాల ప్రజలు,వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దేవనాథ రెడ్డి,మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి లతో కలిసి శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ పేరుతో ప్రజా ఆస్తులను దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వనరులు, భూములు, మౌలిక సదుపాయాలన్నీ



ప్రభుత్వానివే నని,లాభం మాత్రం ప్రైవేటుకు %-% ఇదెక్కడి నీతినిబంధన? అని ఆయన ప్రశ్నించారు. ప్రతి పేద కుటుంబానికి వైద్య విద్య అందించాలన్న లక్ష్యంతో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఇప్పుడు బినామీల హస్తాల్లోకి జారే ప్రమాదంలో ఉన్నాయన్నారు. పిపిపి విధానం పేరుతో మెడికల్ విద్యను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఇది సాధారణ విద్యార్థులకు వైద్య విద్యను పూర్తిగా దూరం చేసే నిర్ణయంగా పేర్కొన్నారు.ఎన్నికల ముందు మాయమాటలతో ప్రజలను కూటమిపార్టీలు మభ్యపెట్టారన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక, వాగ్దానాలు విస్మరించార న్నారు. జగన్ హయాంలో ప్రజల జీవితాలను తాకిన సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదన్నారు.ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామన్న హామీ, ఇప్పటి వరకు ఒక్క రూపాయికీ రూపం ఇవ్వలేదన్నారు.చదువు పూర్తయిన యువత పెద్ద ఆశలతో ఓటు వేసారు.కానీ కూటమి ప్రభుత్వం వారి భవిష్యత్తును ,ఆశలను అడియాశలును చేస్తోందన్నారు.మహిళలకు నెలకు రూ1500 %-% మాట ఇచ్చార18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ1500/- ఇస్తామన్నారు.కానీ ఇప్పటికీ ఆ హామీ ఎక్కడా కనిపించదు. పత్రికల్లో లేదు, బడ్జెట్లలో లేదన్నారు.మహిళల విశ్వాసాన్ని వంచించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే నన్నారు.ఈ ప్రభుత్వ పాలనలో స్పౌజ్ పెన్షన్లు మినహా ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వలేదన్నారు. వికలాంగుల పెన్షన్లలో కూడా సదరం పేరుతో కోతలు వేస్తుండడం అన్యాయమన్నారు.ఆరోగ్యశ్రీ పథకాన్ని బీమా కంపెనీలకు అప్పచెప్పుచుండ డంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కలలు కన్న రోగులకు నాణ్యమైన ఉచితవైద్యం అందదేమోనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రులలో కంటి వెలుగు పథకం క్రింద ఉచిత కంటి పరీక్షలు, ఉచిత కళ్ళద్దాల పంపిణీ కి కూటమి ప్రభుత్వం మంగళంపాడిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలును ప్రభుత్వం పరిష్కరించడం లేదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు సమ్మె చేస్తున్నారన్నారు. మొన్న ఎం ఎల్ హెచ్ పి లు సమ్మె చేశారన్నారు. వైద్యశాఖతో పాటు ఇతర శాఖలలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగిస్తున్నా రన్నారు. విద్యుత్ ఉద్యోగులు ఆందోళన బాట పట్టారన్నారు.సచివాలయ ఉద్యోగులు నిరసన బాట పట్టారన్నారు.